

మన్నూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

» వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా

గుడిహత్నూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆరోగ్య పాఠశాలలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మన్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యూట్రీ గార్డెన్ వాటర్ ప్లాంట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. అంతకు ముందు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు దూరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యంగా ఉండటానికి అలాగే చదువులో దోహదపడుతుందన్నారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ప్లాట్ఫారం నిర్మించడానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలదేవి, జిల్లా విద్యా అధికారి రాజేశ్వర్, డీఆర్‌డీఏ పీడీ రాథోడ్ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సునీత, ఎంపీడీవో ఇంతియాజ్, ఎంఈవో ఉదయ్ రావ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లంబాడాలను జాబితా నుంచి తొలగించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ సంఘాలు

నార్నూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాని డిమాండ్ చేస్తూ శుక్రవారం గొండ్వానా, పంచాయతీ రాయి సెంటర్, తుడుం దెబ్బ, ఆదివాసీ విద్యార్థి సం ఘం నాయకులు మరేగావు నుంచి గాదిగుడ మహా పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెందుర్ దాదిరావు, పెందుర్ సంతోష్, కనక ప్రభాకర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చే వరకు వలస లంబాడాలకు ఎలాంటి ధృవ పత్రాలు జారీ చేయొద్దని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

చలి చంపుతోంది..!



చలిలో వెళ్తున్న చిరువ్యాపారులు

» జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత

» బజార్‌హత్నూర్‌లో అత్యల్పంగా 9.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత

7లో



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాజేశ్వర్

ఆధునిక విద్యాలయాలు గ్రంథాలయాలు : అదనపు కలెక్టర్

» 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఆధునిక విద్యాలయాలు గ్రంథాలయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయంలో వారోత్సవాల ప్రారంబోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉపయోగాలు, తన పాత గుర్తులను పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో రాజేశ్వర్ మాట్లాడుతూ.. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో లైబ్రెరీలు ఉండేవి కాదని, పట్టణ ప్రాంతాలకెళ్లి చదుకోవాల్సి వచ్చేదన్నారు. మారుతున్న కాలంతో పాటు సౌకర్యాలు కూడా పెరిగాయన్నారు. ప్రస్తుతం పల్లెల్లో సైతం గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు మంచి వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. మొబైల్ ఫోన్‌ను పక్కన పెట్టి పుస్తక పఠనం చేస్తే మంచి జ్ఞానం వస్తుందన్నారు. అదే విధంగా గ్రంథాలయంలో అనేక సమస్యలున్నాయని, జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామన్నారు. లైబ్రరీ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, లైబ్రెరియన్‌లు శ్రీనివాస్, శివాజీ, కవులు బొల్లరం బాబన్న, మురళీధర్, సిబ్బంది, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

ఉట్నూర్, నవంబర్ 14(ఆంధ్రజ్యోతి): తెలంగణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ట్రాకర్ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వారితో కలిసి ప్రత్యేక డిజిట ల్ ప్లాంట్ ఫామ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్ వెబ్‌సైట్ నిరుద్యోగులకు మరియు ఉద్యోగం కల్పించే పరిశ్రమలకు ఒక వారధిగా పని చేస్తుందని తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా ఉమ్మడి జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువత వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



బైపోల్‌తో.. బేజారు

» జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో జిల్లా ఎమ్మెల్యేల ప్రచారం

» పట్టణ ఓటర్ల మదతును కూడగట్ట లేకపోయిన నేతలు

» పలు డివిజన్ ఇన్‌చార్జీలుగా వ్యవహరించిన జిల్లా నేతలు

» కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో కారు, కమలం సైలెంట్

» 'ఉప' ఫలితాలు స్థానికంపై ప్రభావం పడే అవకాశం

మన ఎమ్మెల్యేలు ఫెయిల్!!

2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత.. తొలిసారి జరిగిన జూబ్లిహిల్స్ ఉపఎన్నికను ప్రధాన పార్టీలన్నీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఎలాగైనా గెలవాలన్న పట్టుతో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లు ముమ్మర ప్రయత్నాలు చేశాయి. అధిష్ఠానం ఆదేశాలతో పక్షం రోజుల పాటు జిల్లా నేతలంతా జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోనే మకాం వేశారు. చివరకు అధికార కాంగ్రెస్‌కు ఉప ఎన్నికల ఫలితాలు కలిసి రావడంతో ప్రతిపక్షాలు డీలాపడినట్లు కనిపిస్తున్నాయి. అయితే జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు జిల్లా ఎమ్మెల్యేలు పూర్తిగా ఫెయిల్ అయ్యారన్న టాక్ జోరుగా వినిపిస్తుంది.

ఆదిలాబాద్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పార్టీ అభ్యర్థుల తరఫున ఉపఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌లు పడిన కష్టమంతా వృధాగానే మారింది. జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు డోర్ టూ డోర్ ప్రచారం చేసిన ప్రయోజనం లేకుండానే పోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితా ల కోసం బీఆర్ఎస్, బీజేపీ నేతలంతా ఎంతో ఆసక్తిని చూపించారు. కాని కాంగ్రెస్ గెలుపు ఖాయమని తెలిసి పోవడంతో ఎన్నికల ఫలితాలను పూర్తిగా పక్కన పెట్టి ఇతర పనుల పై దృష్టి సారించారు. అనుకున్నట్లుగానే కాంగ్రెస్ అభ్యర్థి గెలవడంతో ప్రతిపక్ష పార్టీలు డైలామాలో పడ్డాయి. అధికార



ఇటీవల జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

కాంగ్రెస్ పార్టీ నేతలు సంబరాల్లో మునిగిపోగా ప్రతిపక్షాలు మాత్రం మౌనంగా ఉండిపోవాల్సి వచ్చింది. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ఫలితం ప్రభావం ఏ మేరకు ఉంటుందోనన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

ఫలించని వ్యూహం

ఉప ఎన్నికల్లో గెలిచేందుకు జిల్లా ఎమ్మెల్యేలు పకడ్బందీగా వ్యూహరచన చేసిన ఫలించక పోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పల్లె ఓటర్ల మాదిరిగా పట్టణ ఓటర్ల మద్ధతును కూడగట్ట లేకపోయారన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాను విడిచి జూబ్లిహిల్స్ నియోజక వర్గానికే పరిమితమైన పార్టీ అభ్యర్థులను గెలిపించ లేకపోయారన్న అపవాదులు వస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా ఎమ్మెల్యేలు విఫలమయ్యారన్న విమర్శలు లేక పోలేదు. పార్టీ అధిష్ఠానం ప్రత్యేక బాధ్యతలను అప్పగించిన విజయవంతం కాక పోవడంపై



జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

బీఆర్ఎస్, బీజేపీలో కొంత నిరాశ కనిపిస్తుంది. ఇద్దరు ఎమ్మెల్యేలు తొలిసారి గెలిచిన వారే కావడంతో రాజకీయ అనుభవం లేకపోవడం రాష్ట్ర రాజకీయాలకు కూడా కొత్తే కావడం పెద్దగా ఈ మేజ్ లేక పోవడంతో ఓటర్ల మద్దతు దక్క లేదన్న విమర్శలు వస్తున్నాయి.

గెలువలేదు..

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో జిల్లా ఎమ్మెల్యేలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించిన ఉప ఎన్నికల్లో గెలవలేక

(6వ పేజీలో....)



సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

» డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి » జిల్లాలో సహకార వారోత్సవాలు ప్రారంభం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పెట్టుబడిదారుల నుంచి పేదలు, రైతులను రక్షించడానికి సహకార సంఘాలు ఏర్పాడ్డాయని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఈనెల 20వ తేదీ వరకు కొనసాగే అఖిల భారత సహకార వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో నిర్వహించిన వేడుకలో భారత తొలి ప్రధాని, సహకార సంఘాల ఆద్యుడు జవాహర్‌లాల్ నెహ్రూ, మహత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సహకార జెండాను ఆవిష్కరించి వందనం చేసి బ్యాంకు సిబ్బందితో కలిసి సామూహికంగా సహకార గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ.. బలహీన వర్గాలతో పాటు రైతుల మేలు కోసం సహకార సంఘాలు ఏర్పడ్డాయన్నారు. రైతులకు అండగా పంట రుణాలతో పాటు ఎరువులు, ఆధునిక యంత్రపరికరాలను అందిస్తున్నామని తెలిపారు. పది మందితో ప్రారంభమైన సహకార సంఘాన్ని అందరి సహకారంతో బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామన్నారు. వారోత్సవాల్లో భాగంగా గ్రామ గ్రామన బ్యాంకు సేవలపై రైతాంగానికి అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా బ్యాంక్ ద్వారా రెండు వేల రుణాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అందించడం జరిగిందని వివరించారు. బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డీజీఎంలు భాస్కర్ రెడ్డి, వెంకటస్వామి, దేవేందర్, మేనేజర్లు శేఖర్, ప్రవీణ్, ఏజీఎంలు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంవద్ద ముఖ్య కార్య నిర్వాహణాధికారి మల్లయ్య శుక్రవారం సహకార జెం



ఉట్నూర్‌లోని సహకార సంఘం వద్ద జెండా ఎగురవేస్తున్న సీఈవో మల్లయ్య

డాను ఆవిష్కరించారు. సహకార వారోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడారు.

ఇంద్రవెల్లి: రైతు శ్రేయస్సే సహకార సంఘాల ప్రధాన ధ్యేయమని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డొంగ్రే మారుతి పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సహకార వారోత్సవాలను పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు.

బోథ్: సహకార సంఘాలు రైతాంగానికి అండగా ఉంటున్నాయని బోథ్ సహకార సంఘం చైర్మన్ కదం ప్రశాంత్ అన్నారు. మండలకేం ద్రంలోని సొసైటీలో సహకార సంఘాల 72వ వారోత్సవాలను పురస్కరించుకుని జెండాను ఎగురవేశారు.

తలమడుగు: రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని సహకార సంఘం సీఈవో మోతే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో వారోత్సవాలను నిర్వహించారు.

నీటి పారుదల రంగానికి కృషి

» కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు » జిల్లావ్యాప్తంగా ఘనంగా బాలల దినోత్సవం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): దేశ మొదటి ప్రధాన మంత్రిగా దేశంలో నీటి పారుదల రంగానికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు అన్నారు. శుక్రవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల నెహ్రూ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున హాజరైన పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వ్యవసాయక దేశంలో సాగు నీటి కోసం ఎన్నో బహుళార్థక సాధక ప్రాజెక్టులు నిర్మించి సస్య శ్యామలం చేసిన గొప్ప చరిత్ర కలిగిన మహను భావుడు నెహ్రూ అని కొనియాడారు. ఆయన హయాంలో దేశం అన్ని రంగాలలో గొప్ప పురోగతి సాధించిందన్నారు. ఆయన ఆశయాలకనుగణంగా నడుచుకోవాలని సూచించారు. ఇందులో కొండ గంగాధర్, గుడిపల్లి నగేష్, మంచాల మల్లయ్య, లోక ప్రవీణ్ రెడ్డి, ఎంఏ షకీల్, శ్రీలేఖ,ఖిజర్ పాషా, రఫీఖ్ పాల్గొన్నారు.

పట్టణంలోని భవిత కేంద్రంలో అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, తదితరులున్నారు.

ఉట్నూర్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బంగారు గూడ మోడల్ స్కూల్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసాలు, నృత్యాలు, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా హెచ్ఎం రాజశేఖర్ మాట్లాడారు.

గుడిహత్నూర్: భారత తొలి ప్రధాని దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అంతకుముందు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు.

ఇంద్రవెల్లి: దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బుద్ధనగర్ కాలనీలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నార్నూర్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద నెహ్రూ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

బోథ్: మండలంలోని ఆయా పాఠశాలల్లో శుక్రవారం నెహ్రూ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులు ఆడి పాడారు.

మావల: పట్టణంలోని ఎంపీయూపీఎస్ కేఆర్‌కే కాలనీ తెలుగు మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అన్నదానం జగదీశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరికొండ: ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీప్రియ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సంగీత, విజయ, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



బోథ్‌లో వేదం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



బంగారుగూడలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ర్యాగింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

» జిల్లా న్యాయాధికారి కె.ప్రభాకర్ రావు

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రిమ్స్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ర్యాగింగ్, డ్రగ్స్ మత్తు పదార్థాల ప్రమాదాలపై అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని జిల్లా న్యాయాధికారి కె.ప్రభాకర్ రావు జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ర్యాగింగ్, డ్రగ్స్ వంటి దురలవాట్లు యువజీవితాన్ని అంధకారంలోకి తీసుకెళ్తాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సి.ఎం. రాజ్యలక్ష్మి, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్రాల నాగేశ్, రిమ్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి కె.ప్రభాకర్ రావు



వాంకిడి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కల్పిస్తున్న అధికారులు

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

నేరడిగొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత అని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్, సూపర్‌వైజర్ మంజుల అన్నారు. మహిళా శిశు సంక్షేమ, వికలాంగుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వాంకిడి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగితే పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం జరుగుతుందని పేర్కొన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సేవల గురించి వివరించారు. ఎక్కడైనా బాల్యవివాహాల సమాచారం తెలుసుకున్న వెంటనే ఈ టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలన్నారు.

ఇంద్రవెల్లి: బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని సఖి సెంటర్ ఇన్‌చార్జీ సెంటర్ అడ్మిన్ లావణ్య అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'బేటీ బచావో బేటీ పడావో' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

ఘనంగా లాహోజీ సాల్వే జయంతి

ఉట్నూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని హస్నాపూర్‌లో శుక్రవారం లాహోజీ సాల్వే జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు వాగ్మారే కిరణ్ ఆధ్వర్యంలో ప్రథమ క్రాంతికారి ఓస్తాద్ లాహుజీ సాల్వే 231వ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేస్తూ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని పతనం చేయుటకు ఒక బలమైన సైన్యమును తయారు చేయడానికి ఒక సైనిక గురుకులంను ఏర్పాటు చేశారన్నారు. మరో ఎన్నో రకాల యుద్ధ ఆయుధాలు శిక్షణకు చేరువ చూపెట్టారని కొనియాడారు.

ఇచ్చోడ: మండలంలోని ముక్రా(కె) గ్రామంలో శుక్రవారం లాహుజీ సాల్వే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అ సందర్భంగా జెండా ఎగురవేసి మహనీయులు చత్రపతి శివాజీ మహారాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, అనాబావు సాటు, లాహుజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నార్నూర్: స్వాతంత్ర సమరయోధుడు క్రాంతి లాహుజీ సాల్వేకు భారత ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇవ్వాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బి.గజానంద్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని 231వ లాహుజి సాల్వే జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో కాంతారావు దూర్లే, సురేష్ ఆడె, యశ్వంత్రవు చవాన్, వసంత్ ఆడె, చవన్ ప్రకాష్, కోరేల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోను బుగ్గారం(బి) ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవం, స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ

ఉట్నూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజు మర్మాట్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకోవాలని సూచించారు. వసతి గృహంలోని రికార్డులను పరిశీలించడంతో పాటు వంటగదిని సందర్శించి రాత్రి భోజనానికి వండుతున్న వంటకాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యశోదను ఆదేశించారు. ఇద్దరు సీఆర్టీలు సీఎల్ పెట్టి వెళ్లారని, మరో ఇద్దరు ఇన్‌చార్జి హెచ్ఎంతో అనుమతి వెళ్లడంతో.. మరోసారి ఇలా కాకుండా చూసుకోవాలని పీవో ఆదేశించారు. అలాగే, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న పీవో

రాష్ట్రస్థాయి క్రీడలకు బాలికల ఎంపిక

ఉట్నూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయిలో ఇన్‌స్పైర్ మనక్ అవార్డుకు, ఆశ్రమ పాఠశాల విద్యార్థిని, జోనల్ స్థాయి క్రీడలలో మండలంలోని గిరిజన సంక్షేమ నర్సాపూర్(బి) బాలికల పాఠశాల విద్యార్థినిలు ఎంపిక చేయాలని ప్రధానోపాధ్యాయులు రాథోడ్‌ప్రకాష్ తెలిపారు. 2025-26 జోనల్ లెవల్ గేమ్స్-స్టేట్ లెవల్ సెలక్షన్ మరియు ఇన్‌స్పైర్ అవార్డు సెలక్షన్ అయ్యారన్నారు. ఈ కార్యక్రమాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కూల్ ప్రతిష్టను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లారన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, స్కూల్ ప్రోత్సాహం ఫలితంగా ఈ విశేష విజయాలు సాధ్యమయ్యాయన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీలలో నర్సాపూర్ బి, బాలికల పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారన్నారు. పందెం మీటర్ల రన్నింగ్ పోటీలలో శైలజ, చెస్ పోటీలలో గోదావరి, వాలీబాల్‌కు దేవుబాయి, భగీరథ, రాంబాయిలు క్రీడా నైపుణ్యం, క్రమశిక్షణ, సమర్థతను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్, పీడీ సాగర్, ఉపాధ్యాయులు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో తుకడోజి మహరాజ్ పుణ్యతిథి

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తుకడోజి మహారాజ్ 57వ పుణ్యతిథిని గురుదేవ్ సేవ మండల్ ఆధ్వర్యంలో భక్తిప్రపత్తుల నడుమ నిర్వహించారు. శుక్రవారం రాంనగర్ లోని కోదండ సీతారామాలయం నుంచి తుకడోజి మహారాజ్ చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. కాలనీలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు పల్లకికి హారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్ సేవ మండల్ రామారావ్, భాస్కర్, బండారి దేవన్న, సాంబాజీ, మోతిరాం, సుశీల నైతం, గైరబాయి, లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల బీజేపీ శ్రేణుల సంబరాలు

ఉట్నూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బీజేపీ ఘాట్‌బందన్ ఆధ్వర్యంలో బిహార్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన సందర్భంగా బీజేపీ ఉట్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో భాణాసంచా పేల్చి సంబరాలను జరుపుకున్నారు. భాణాసంచా పేలుస్తూ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బింగి వెంకటేశ్, రాష్ట్ర మహిళ మోర్చా నెంబర్ జాదవ్‌సుమన్‌బాయి, రాష్ట్ర ఎస్టీ మోర్చా కౌన్సిల్ మెంబర్ టేకం హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి కొండేరిరమేష్, ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి రాథోడ్ శేషారావు, మాజీ జడ్పీటీసీ సాడిగేగంగన్న, బాణావత్‌జగన్, నాయకులు ఉష్కముల దేవిదాస్, సాడిగే రాజేశ్వర్, సొంటకే శ్రీకాంత్, వైద్య శ్రీనివాస్, గంట విజయ్, శ్రీమంగలిరాహుల్, గాలిశ్రీకాంత్, కనక విజయ్, పందిరి భీమన్న, బి.వెంకటేష్, చింతల రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులు విజయం సాధించడంపై శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ గౌరవిస్తున్నారని, అందుకు బిహార్ ఎన్నికలే ఉదాహరణ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దేవపూజ్ మారుతి, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ దీపిక్ సింగ్ శేకవత్, ఖానాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ ఆరేళ్లి రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.


ఇంద్రవెల్లిలో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

ఆధార్ సేవల్లో వేగం పెంచాలి

● ఆధార్ ఆపరేటర్ల సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆధార్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో ఆధార్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల నిర్వహించిన ఆధార్‌మీసేవ ప్రత్యేక సమీకృత శిబిరాల్లో దరఖాస్తు చేసిన విద్యార్థులకు మంజూరైన ఆధార్ కార్డులు, ఆదాయ, నివాసంతో పాటు పలు ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆధార్ కేంద్ర నిర్వాహకులకు ల్యాప్‌టాప్‌లను కూడా అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సేవల్లో ఆధార్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇందులో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, ఈడీఎం రవి, సెక్టోరల్ అధికారి రఘు రమణ, ఆధార్, మీసేవ కేంద్రాల నిర్వాహకులు, మండల తహసీల్దార్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

ఆదిలాబాద్ టౌన్: ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ర్యాంక్ సాధించాలంటే పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం జిల్లా కోర్ట్ కాంప్లెక్స్‌లోని బార్ అసోసియేషన్ హాల్‌లో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల నియామకం కోసం అభ్యర్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో రాణించాలంటే నిరంతర అభ్యాసం అత్యవసరమని, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. అనంతరం కలెక్టర్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ అవగాహన సదస్సులో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, న్యాయవాదులు, శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో కలెక్టర్ రాజర్షి షా

క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి

నేరడిగొండ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మధుమేహ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని నేరడిగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సద్దాం అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్‌లో 'ఆరోగ్య కళాశాల'

బజార్‌హత్నూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆరోగ్య కళాశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య కళాశాల స్పెషల్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్‌కు సన్మానించారు. ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్, అధ్యాపకులు న్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

భీంపూర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్పల్‌కోటి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ కేమా గంగయ్య తల్లి ఇటీవలే మృతి చెందగా ఆ కుటుంబాన్ని, అలాగే నిపాని పార్టీ సీనియర్ నాయకులు నల్ల రామ్ రెడ్డి, గోపిడి నాగరెడ్డిల కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం నాయకులతో కలిసి పరామర్శించారు.

న్యూట్రిషియన్ గార్డెన్‌లను విధిగా పెంచాలి

సిరికొండ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రతీ పాఠశాలలో న్యూట్రిషియన్ గార్డెన్స్ పెంచాలని ఎంపీడీవో రయిూస్ ఉల్లా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యూట్రిషియన్ గార్డెన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈవో సునీల్, ఎంపీవో సంతోష్, ఏపీవో జాదవ్ భీంరావ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'26న భారత రాజ్యాంగ దినోత్సవం'

ఇంద్రవెల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): దేశ పౌరులందరూ సమాన స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి భారత రాజ్యాంగమే కారణమని, అలాంటి ఈనెల 26న ఇంద్రవెల్లిలో జరిగే రాజ్యాంగ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సమతా సైనిక్ దళ్ దక్షిణ భారత రాష్ట్రాల సంఘటక్ వాగ్మారే దీపిక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ దినోత్సవ ఏర్పాట్లపై దళిత సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏక తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నవంబర్ 26న ఆమోదించిన సందర్భంగా ఇంద్రవెల్లిలో జరిగే రాజ్యాంగ దినోత్సవాన్ని దళితులు, అంబేద్కర్ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జూబ్లీహిల్స్ విజయంపై కాంగ్రెస్ సంబరాలు

అభివృద్ధికే జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ పలువురు సీనియర్ నాయకులు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఆవరణలో పెద్దఎత్తున హాజరైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు. అదేవిధంగా, జిల్లాలోని ఉట్నూర్, బోథ్, నార్నూర్, మావల, నేరడిగొండ, బజార్‌హత్నూర్‌తో పాటు ఆయా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. - నెట్‌వర్క్


ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో మిఠాయిలు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

బైపోల్‌తో.. బేజారు

(5వ పేజీ తరువాయి...)

పోయామన్న భావనే వెంటాడుతుంది. దీంతో నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను వాయిదా వేసి మరి ఉపఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేశారు. పలు ప్రారంభోత్సవాలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలను వాయిదా వేసుకున్నారు. ఎన్నికల తర్వాతనే చెక్కుల పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు. అలాగే పలు పరామర్శలు, ప్రైవేట్ కార్యక్రమాలను కూడా ఉపఎన్నికల కారణంగా హాజరుకాలేక పోయారు. ఇంత చేసినా ఉపఎన్నిక ఫలితం కలిసి రాకపోవడంతో కొంత నిరుత్సాహనికి గురవుతున్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్‌కు షేక్‌పేట్, వెంగల్‌రావ్ కాలనీ, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు రహిమత్‌నగర్ డివిజన్‌ల బాధ్యతలను అప్పగించారు. అయితే ఈ డివిజన్లలో ఎక్కువగా మైనార్టీ ఓటర్లే ఉండడంతో కాంగ్రెస్ వైపు మొగ్గుచూపినట్లు చెబుతున్నారు.

డీలాపడిన కారు, కమలం

ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ఓడిపోవడంతో బీఆర్ఎస్, బీజేపీ క్యాడర్ డీలా పడి కనిపిస్తుంది. ఇన్నాళ్లు కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని ప్రచారం చేసిన ప్రతిపక్షాలు ఉపఎన్నికల ఫలితం తర్వాత పూర్తిగా సైలెంట్‌ై పోయాయి. నిత్యం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే సోషల్ మీడియా ఇన్‌చార్జీలు కూడా మౌనంగానే కనిపిస్తున్నారు. అన్ని మండలాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలను జరుపుకుంటు జోష్‌తో కనిపిస్తుంది. ఇదే జోష్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ నేతలు పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నా రు. ఆదిలాబాద్, బోథ్ రెండు నియోజకవర్గాల్లోను అధికార పార్టీకి ఎమ్మెల్యేలు లేకపోవడం కొంత ఇబ్బందికరంగా మారుతుంది. జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తుంది. కానీ రెండు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్‌కు కారు, కమలం పార్టీలతో గట్టి పోటీ ఎదురవుతుంది.

జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు బీర్సాముండా : ఎంపీ

ఉట్నూర్, నవంబర్14 (ఆంధ్రజ్యోతి): ఆదివాసుల హక్కుల కోసం 25ఏళ్ల వయసులోనే బీర్సాముండా సమాజం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారని ఎంపీ గోడం నగేష్ అన్నారు. గురువారం రాత్రి స్థానికంగా నిర్వహించిన జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయనతో పాటు ముఖ్యవక్తగా కోరిగింజ రామచంద్రయ్య అఖిల భారతీయ ప్రశిక్షణ తొలి సభ్యులు వనవాసి కళ్యాణ పరిషత్ హెచ్‌కె నాగు అఖిల భారతీయ ఉపాధ్యక్షులు వనవాసి కళ్యాణ పరిషత్ వెంకటేశ్వరరావు దేశ్‌పాండే ప్రాంత కార్యదర్శిలు హాజరైన సమావేశంలో ఎంపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ పట్టణంలోని కళాశాల విద్యార్థులు, యువతి యువకులు పాల్గొన్నారు.

అలాగే, బీర్సాముండా జయంతి వేడుకలను స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉట్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బీర్సాముండా 150వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ టేకం హరిప్రసాద్, రాష్ట్ర మహిళా ఎస్టీ మోర్చా మెంబర్ జాదవ్ సుమన్‌బాయి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే పోటీలు

బోథ్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించాలన్న దృక్పథంతో వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని న్యాయవాది పి.శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం బీర్సాముండా జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరకంగా ఎంతో ఇందులో హెచ్‌ఎం శేఖర్, మిథున్, మాజీ సర్పంచ్ సుగుణ, మండల ప్రముఖ కనక అమృత్, నీలాకాంతరావు, నాయకులు గోపాల్, వినోద్, సాయి, దీపక్, జంగ్రాజ్, దశరథ్, క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న న్యాయవాది శంకర్

ప్రతీఒక్కరు అన్నబాహు సాఠె అడుగుజాడల్లో నడుచుకోవాలి

» ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్


అన్నబావు సాఠె విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

భైంసా, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): సాహిత్య సామ్రాట్ అన్నబాహు సాఠె బోధనలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగుతూ ఆయన అడుగు జాడల్లో నడవాలని ముథోల్ ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ సూచించారు. భైంసా పట్టణంలో శుక్రవారం అన్నబాహు సాఠె విగ్రహ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విగ్రహ ఆవిష్కరణలో ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆనంద్‌రావ్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ సిద్ధంవార్ వివేకానంద, బీజేపీ నేత బోస్లే మోహన్‌రావ్ పాటిల్, బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు విలాస్ గాదేవార్‌లతోపాటు ప్రముఖ వైద్యులు డా.దామోదర్‌రెడ్డి, అనిల్ జాధవ్, రామకృష్ణగౌడ్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రైవేట్ వైద్యులతో డీఎంహెచ్‌వో సమావేశం

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం కెమికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010, పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ నిబంధనలను, పీసీపీ ఎన్‌డీటీ నిబంధనలను అందరు వైద్యులు పాటించాలని సూచించారు. ప్రతీ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించాలని, సర్వీస్ చార్జెస్ లిస్ట్ ప్రదర్శించాలని, ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల పేర్లు అందిస్తున్న సేవలను తెలపాలన్నారు. ఫైర్‌సేఫ్టీ పొ ల్యూషన్ కంట్రోల్ బోర్డ్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమ నిబ ంధనలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. సమావేశంలో కార్య క్రమ నిర్వహణ అధికారులు డాక్టర్స్ నయనారెడ్డి, సౌమ్య, ప్రత్యూష, ఆశిష్ రెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ రామచంద్రారెడ్డి, స్టేట్ సెక్రటరీ డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ జిల్లా విస్తరణ మీడియా అధికారి బారె రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి అల్లోల

నిర్మల్ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మహాలక్ష్మి గుడిలో దొంగలు పడ్డారని విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం బంగల్‌పేట్‌లోని మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ పూజారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగలు దేవుడు సొమ్ముతో బతకడం వారి జీవితాలు నాశనంకు దారి తీస్తాయన్నారు. మాజీ మంత్రి వెంట ఆలయ చైర్మన్ కే. శ్రీకాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కే. గంగాధర్, బంగల్‌పేట్ యూత్ అధ్యక్షులు పెండం శ్రీనివాస్, ధర్మాజీ రాజేందర్ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్, అప్పాల మహేష్ మాజీ చైర్మన్, ముడుసు సత్యనారాయణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, పీవీ రమణారెడ్డి పీఏసీఎస్ చైర్మన్, నాళం శ్రీనివాస్ పీఏ, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు


కడెంలో టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకుంటున్న నాయకులు


మిఠాయిలు పంచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

జూబ్లీహిల్స్ గెలుపుపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

» టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకున్న నాయకులు

భైంసా, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో శుక్రవారం జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. భైంసాలో గడ్డెన్నకాక కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకోగా, కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో మాజీ ఎమ్మెల్యే నారాయణ్ పాటిల్ వర్గీయులు విజయోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు జూబ్లీహిల్స్ ఓటర్లు పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో కుభీర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఫారూక్ అహ్మద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని అన్నబాహుసాఠే విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నారాయణ్‌రావుపటేల్ వర్గీయులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ బషీర్‌పటేల్, భైంసా ఆత్మ కమిటీ చైర్మన్ సిద్ధం వార్ వివకానంద్, నాయకులు బంకబాబు, సందీప్ దుగ్గే, రాందాస్, సహెబ్‌రావు, సతీష్, పరశురాం, రవి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్: జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం వద్ద నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్ను నాయకులు, కార్యకర్తలు భారీ సంబురాలు జరుపుకున్నారు. కార్యాలయం పరిసరాలు టపాసుల ధ్వనులతో, కాంగ్రెస్ పార్టీ నినాదాలతో సందడి చేశాయి. నాయకులు పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయంపై ఖానాపూర్ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో టపాకాయలు పేల్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నర్సయ్య, తదితరులున్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంతోపాటు ధర్మోరా గ్రామంలో మాజీ ఎంపీ పీ, అడెల్లి పోచమ్మ డైరెక్టర్ మామిడి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో టపా సులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మామిడి నారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, బైండ్ల సాయన్న, అసీబ్, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, మెడికల్ రవి, భూమన్న, ధర్మన్న, తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రంలోని అన్నబాహుసాఠే విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నారాయణ్‌రావుపటేల్ వర్గీయులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ బషీర్‌పటేల్, భైంసా ఆత్మ కమిటీ చైర్మన్ సిద్ధం వార్ వివకానంద్, నాయకులు బంకబాబు, సందీప్ దుగ్గే, రాందాస్, సహెబ్‌రావు, సతీష్, పరశురాం, రవి తదితరులు పాల్గొన్నారు.

ముథోల్: ముథోల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగా రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ చౌరస్తాలో టపాకాయలు పేల్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌నాథ్ రెడ్డి, కిషన్ పతంగి, కిషన్ పటేల్, రావుల శ్రీనివాస్, దిగంబర్, అజీజ్, నగేష్, నజీమ్, సందూర్ యాదవ్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కడెం: కడెం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్, నాయకులు తక్కల సత్యనారాయణ, పాలకుర్తి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సిరాజుద్దీన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రవి, నాయకులు కల్లెడ భూమన్న, రాజు, బిట్లింగ్ రజినీకాంత్, సుదర్శన్, రవి, తదితరులున్నారు.


ఖానాపూర్‌లో మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు


ముథోల్ సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

'పశువైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి'

కుభీర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పశువైద్యాధికారిని నిర్లక్ష్యంతో గేదె మృతిచెందిందని, పశువైద్యాధికారి చర్యలు తీసుకోవాలని రైతులు శుక్రవారం ధర్నా చేశారు. గేదెకు వైద్య పరీక్షలు చేయడంలో నిర్లక్ష్యం చేయడంతోనే గేదె మృతిచెందిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతిచెందిన గేదెను వెటర్నరీ ఆసుపత్రి ముందు వదిలివెళ్లారు. ఈ విషయమై పశువైద్యాధికారికి వివరణ కోరగా.. అనారోగ్యానికి గురైన గేదెకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందించినా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు.

రుణాలపై అవగాహన

నర్సాపూర్(జి), నవంబరు14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) నర్సాపూర్(జి) బ్రాంచ్ ఆధ్వర్యంలో రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ మేనేజర్ విలాస్, చీఫ్ మేనేజర్ భరత్, బ్రాంచ్ మేనేజర్ కే. సంతోష్‌లతోపాటు ఇతర అధికారులు హాజరయ్యారు. అధికారులు ముఖ్యంగా హౌసింగ్, మార్ట్‌గేజ్, గోల్డ్, వెహికల్, విద్యా, వ్యాపార, వ్యవసాయ (పశు సంబంధిత రుణాలు, ఏఐఎఫ్‌తో సహా) రుణాల గురించి వివరించారు. రుణాల కోసం నేరుగా బ్యాంక్‌ను సంప్రదించాలని సూచించారు.

సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తానూర్, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): సహ కార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకో వాలని పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌రావుపటేల్ అన్నారు. మండల కేంద్రం తానూర్‌లోని సహకార సంఘ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సహకార సంఘం వారోత్సవాలను ప్రారంభిం చారు. పీఏసీఎస్ చైర్మన్ నారాయణ్‌రావుపటేల్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భూ మయ్య, ఏడీసీబ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ సింధే, పీఏసీఎస్ సిబ్బంది, సిబ్బంది ఉన్నారు.

కుంటాల: కుంటాల సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈనెల 14న ప్రారంభమైన ఉత్సవాలు 20 వరకు చేపట్టనున్నట్లు చైర్మన్ సట్ల గజ్జారాం పేర్కొన్నారు. కార్యక్రమంలో


జెండా ఎగురవేసి సహకార ఉత్సవాలను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శైలజ రమేష్‌రావు

సహకార సంఘం సిబ్బంది ఉన్నారు.

కడెం: సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కడెం మండలం పాండ్వాపూర్ పీఏసీఎస్ చైర్మన్ శైలజ రమేష్ రావు, కడెం ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ ఎస్. రాజేశ్వరరావు, సొసైటీ సీఈవో కాసుల రాజేందర్ పీఏసీఎస్, క్యాషియర్ ముత్యాల రాజేందర్, డైరెక్టర్ కర్నాటక రాజన్న, సంతపురి సుగుణ, పోశం, కార్యదర్శి రాజం, సిబ్బంది రఘు, రాజేందర్, సాయి, రైతులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్రైం సమాచారం

రైల్వే డబుల్ లైన్ పనుల్లో విషాదం

» కరెంటు షాక్‌తో కూలి మృతి

» నష్టపరిహారం కోసం కుటుంబ సభ్యుల డిమాండ్


గంగాధర్(ఫైల్)

బాసర, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్రలోని నాందెడ్ టూ నిజామాబాద్ డబుల్ లైన్ రైల్వే పనులు జరుగుతున్న ప్రాంతంలో విషాదం చోటు చేసుకుంది. రైల్వే పనుల్లో నిత్యం కూలి పని చేస్తున్న ఓ వ్యక్తి కరెంటు షాక్‌కు గురయి దుర్మరణం పాలయ్యాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. మృతుడిని మహారాష్ట్ర నాందెడ్ జిల్లా, ధర్మాబాద్ తాలూకా, బాలాపురం గ్రామానికి చెందిన కొరారి గంగాధర్(30)గా గుర్తించారు.

ఇనుప చువ్వ తగిలి మృతి

వివరాల్లోకి వెళితే... శుక్రవారం ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో గంగాధర్ తోటి కూలీలతో కలిసి రైల్వే డబుల్ లైన్ నిర్మాణ పనుల్లో ఉన్నాడు. ఈ క్రమంలో ఆకస్మాత్తుగా ఇనుప చువ్వ కరెంటు వయరుకు తగలడంతో గంగాధర్ తీవ్రమైన విద్యుత్ షాక్‌కు గురయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో తోటి కూలీలు, కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భైంసా ఏరియాసుపత్రికి తరలించారు.

ఆరుగురు ఆడపిల్లలతో భార్య కన్నీరు.. మున్నీరు..

మృతుడు గంగాధర్‌కు భార్య సీమాతో పాటు ఆరుగురు కూతుళ్లు ఉన్నారు. చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయిన ఆరుగులు బాలికలను, భర్తను కోల్పోయిన సీమను చూసి తోటి కార్మికులు కన్నీరుపెట్టుకున్నారు. దీనిపై కుటుంబ సభ్యులు తమ బాధను వ్యక్తం చేస్తూ కాంట్రాక్టర్‌ను ఆశ్రయించగా, ఎలాంటి సరైన సమాదానం ఇవ్వక పోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బాసర ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

సెల్‌ఫోన్ దొంగతనం చేసిన ఇద్దరి అరెస్ట్

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బాధితుడికి తెలియకుండా సెల్ ఫోన్‌ను దొంగతనం చేసిన ఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి చెం దిన సామల ప్రశాంత్ గత సంవత్సరం అక్టోబర్ 14వ తేదీన ఒక పాన్ షాప్ వద్ద నిందితులలో ఒకరైన బాలశంకర్ కృష్ణతో కూర్చున్న సమయం లో బాధితునికి ఉన్న రెండు మొబైల్ ఫోన్‌లలో ఒక ఫోన్‌ను బాలశంకర్ కృష్ణ బాధితునికి తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా దొంగలించినట్లు పేర్కొన్నారు. మొబైల్ ఫోన్‌ను కొన్ని రోజుల తర్వాత తన బంధువైన భైరి భాను ప్రసాద్ అనే వ్యక్తికి అందజేసి వినియోగించుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో బాధితుడు సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పోలీసుల ద్వారా ఫిర్యాదు చేయగా మొబైల్ ఫోన్‌ను కనుగొని దర్యాప్తు చేశామన్నారు. నిందితుడు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిషన్ సభ్యుడుగా ఉన్నారని, నేరానికి పాల్పడిన కారణంగా వీరిద్దరిని గురువారం అరెస్ట్ చేసి న్యాయస్థానం ద్వారా రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ప్రజలను బెదిరించే వారిపట్ల, రౌడీయిజం చేసేవారిపట్ల, దౌర్జన్యం చేసే వారి పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించనున్నట్లు చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం దౌర్జన్యం చేసే వారి పట్ల చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారి పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని సూచించారు.

హత్యకేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు

ఉట్నూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజన్నగూడలో సమీప బంధువుని కర్రతో కొట్టి హత్య చేసిన గడ్డం భగవాన్‌కు శుక్రవారం సెషన్ కోర్టులో న్యాయమూర్తి ఏడేళ్ల జైలుశిక్ష రూ.వెయ్యి జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారని ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మడావి ప్రసాద్ తెలిపారు. 2024లో జరిగిన ఈ సంఘటన ప్రత్యేక ప్రాసిక్యూటర్ రహీంకేసు వాదించి నిందితుడి పై నేరాలు నిరూపితం చేయడంతో న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావు తీర్పు వెలువరిస్తూ భగవాన్‌కు ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 1000 జరిమానా విధించారని అన్నారు. కేసు దర్యాప్తులో నైపుణ్యాన్ని ప్రదర్శించి నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన ఉట్నూర్ పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

గంజాయి స్వాధీనం..

పోలీసుల అదుపులో బాలుడు


సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ సీఐ కృష్ణ

నిర్మల్ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న ఓ బాలుడిని అదుపులోకి తీసుకొని 115 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మీడియా సమావేశంలో రూరల్ సీఐ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల భారత్ ట్రేడర్స్ మార్బుల్ షాప్ వద్ద ఒక బాలుడు(17) గంజాయి ప్యాకెట్లు అమ్ముతున్నాడని విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు శుక్రవారం దాడులు నిర్వహించి మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాలుడి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో 27 (115 గ్రాముల) గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వెంటనే బాలుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తాను గత రెండు నెలల నుండి పెంబి మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన మేఘావత్ వినోద్ నుంచి తక్కువ ధర కు 50 గంజాయి ప్యాకెట్లు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముతున్నట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో ఆ మైనర్ బాలుడికి గంజాయి సేవించే అలవాటు ఉన్నట్లు తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కేసు ఛేదనలో చురుకుగా వ్యవహరించిన రూరల్ ఇన్ స్పెక్టర్ ఎం. కృష్ణ, ఎస్సై లింబాద్రి, ఏఎస్సై బాబారావు, హెడ్ కానిస్టేబుల్ గంగయ్య, కానిస్టేబుళ్లు సంతోష్, శ్రీనివాస్ గౌడ్‌లను జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారని తెలిపారు.

డీ అడిక్షన్ సెంటర్‌కు తరలింపు

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గంజాయికి బానిసైన గుడిహత్నూర్ మండలానికి చెందిన ఒక వ్యక్తిని తన తల్లిదండ్రుల పూర్తి అనుమతితో న్యాయస్థానం ముందు హాజరు పరచగా బాధితునికి పూర్తి నయం అయ్యేంతవరకు పట్టణంలోని డవ్ సెంటర్‌లో చికిత్సను అందించాలని ఆదేశించామనిని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. జిల్లాలో మార్పు నకు నాంది పడిందని, గంజాయికి, మాదకద్రవ్యాలకు బానిసగా మారిన వ్యక్తులకు నయం చేసేందుకు జిల్లా పోలీసు యంత్రంగం సరికొత్త ఆలోచనతో ముందుకు వెళుతుందని తెలిపారు. గూడిహత్నూర్ గ్రామం హిందుస్థాన్ డాబా వద్ద ఓ వ్యక్తి గంజాయి సేవిస్తున్నాడన్న సమాచారం అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో అనుమానాస్పదంగా తిరుగుతున్న రాథోడ్ దేవిదాస్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. సదరు వ్యక్తి గంజాయి సేవిస్తున్నట్లు అంగీకరించగా, డ్రగ్ టెస్ట్ కిట్ ద్వారా పరీక్షించగా టీహెచ్‌సీ పాజిటివ్‌గా వచ్చిందన్నారు. అనంతరం డ్రగ్ టెస్ట్ కిట్ కంటైనర్, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, స్టేషన్‌కు తీసుకురాగా, అవసరమైన చర్యలు తీసుకునేందుకు కేసు నమోదు చేశామన్నారు. మార్పును కోరుకునే తల్లిదండ్రులు వ్యసనాలకు బానిసైన వ్యక్తుల అలవాట్లను మార్చేందుకు జిల్లా పోలీసుల వద్దకు వచ్చినట్లయితే వారికి పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వ్యసనాల బారిన పడిన వ్యక్తులను మార్చేందుకు న్యాయస్థానం ద్వారా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తును కోరుకునే తల్లిదండ్రులు, మార్పు కోరుకునే తల్లిదండ్రులకు సదవకాశంగా దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. తల్లి దండ్రులు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ గాని, ఎలాంటి సహాయ సహకారాలకైన మెసేజ్ యువర్ ఎస్సీ ద్వారా ఏర్పాటుచేసిన 87126 59973 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు.

చలి చంపుతోంది!

» బజార్‌హత్నూర్‌లో అత్యల్పంగా 9.3 ఉష్ణోగ్రతలు నమోదు


ఆదిలాబాద్ జిల్లా పరిసర ప్రాంతాలను కప్పేసిన దట్టమైన పొగమంచు

ఆదిలాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): చలి తీవ్రతతో జనం గజగజ వణికి పోతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వారం రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోవడంతో చలితీవ్రత పెరిగి పోతుంది. శుక్రవారం జిల్లా సగటు గరిష్ట ఉష్ణోగ్రత 29.0 కాగా కనిష్టంగా 10.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా బజార్‌హత్నూర్ మండలంలో 9.3, బోథ్ మండంల పొచ్చెరలో 9.7, భీంపూర్ మండలం అర్లి(టి)లో 9.8, తాంసిలో 10.1, సోనాలలో 10.3, సాత్నాలలో 10.4, ఇచ్చోడలో 11.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో 15.0 డిగ్రీల లోపే కనిష్ట ఉష్ణోగ్రతలు కనిపిస్తున్నాయి. ఉదయం రాత్రి వేళల్లో తీవ్రమైన చలిగాలులు, దట్టమైన పొగమంచు కప్పేయడంతో మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్రమైన చలితో వణికి పోతున్నారు. చలి తీవ్రత పెరిగి పోవడంతో పంటల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని రైతులు చెబుతున్నారు.సీజనల్ వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ముఖ్యంగా వెచ్చని దుస్తుల అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. వృద్ధులు, చిన్న పిల్లలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వాకర్స్, కూలీలు, మున్సిపల్ కార్మికులు, పాల వ్యాపారులు కొంత ఆలస్యంగా బయకు వస్తున్నారు. మరో వారం రోజుల పాటు జిల్లా పై చలిగాలుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు.

ఉగ్రదాడిపై కొవ్వొత్తుల నిరసన


ముథోల్‌లో కొవ్వొత్తులతో నిరసన

ముథోల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన ఘోర ఉగ్ర దాడిలో పలువురు పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన పట్ల ముథోల్‌లో బీసీ సంఘం తాలూకా అధ్యక్షులు రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఉగ్ర దాడిలో మ రికొందరు తీవ్రంగా గాయపడిన నేపథ్యంలో ఉగ్రవాదాన్ని ఖండిస్తూ ము థోల్‌లో శుక్రవారం సాయంత్రం గాంధీ చౌక్‌లో శాంతియుత నిరసన కార్య క్రమం నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి ప్రాణాలు కోల్పోయిన ప్రజల ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని, దేశ భద్రత కోసం ప్రతీ పౌరుడు ఏకం కావాల్సిన సమయం ఇదేనని తెలి పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, జేఏసీ బీసీ మండల ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, వీడీసీ అధ్యక్షులు విఠల్, దశరథ్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కుభీర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం అన్నాబాహు సాఠే మండల కమిటీ ఆధ్వర్యంలో, మహిళలు ఆధ్వర్యంలో భైంసా సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుభీర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే లేక పోవడంతో పేదల ప్రజలు ఎక్స్‌రేల కోసం ఆర్థికంగా బాదలు పడుతున్నారని, కావున ఎక్స్‌రే మిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా వానాకాలంలో ఆసుపత్రి ఆవరణ మొత్తం నీటితో బురద మయం అవుతుండడంతో ఆసుపత్రికి వెళ్లలేక రోగులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారని, కావున ఆసుపత్రి ఆవరణలోవర్షాకాలం వరద నీటిని మళ్లించి ఆవరణలో బురద కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దత్తుర, జి. విలాస్, గంగాధర్ రవి, సురేష్, శంకర్, సుభాష్, మహిళలు జి. జ్యోతి, గజేందర్, ఉన్నారు.

ఐకేపీ ద్వారానే ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలి

● జిల్లా జాయింట్ కలెక్టర్‌కు తాండ్ర రైతుల విన్నపం


జిల్లా కలెక్టరేట్‌లో నిరసన తెలుపుతున్న తాండ్ర గ్రామ రైతులు

నిర్మల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామంలో కొన్నేళ్లుగా ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈ యేడు సైతం కొనసాగించాలని సారంగాపూర్ మండలం తాండ్ర గ్రామ రైతులు కోరారు. ఈ మేరకు శుక్రవారం జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఈ కొనుగోలు కేంద్రం ద్వారా 8,000ల క్వింటాళ్ల ధాన్యాన్ని విజయవంతంగా కొనుగోలు చేస్తారన్నారు. ప్రస్తుత ఏడాది ఐకేపీ నుంచి డీసీఎం ఎస్‌కు కొనుగోలు కేంద్రాన్ని కేటాయించే యత్నాలు జరుగుతున్నాయన్నారు. అలా చేస్తే తమ గ్రామంలోని 35 మంది మహిళలు ఉపాధిని కోల్పోతారన్నారు. తమ గ్రామంలో యధావిధిగా ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు సుగుణ, లక్ష్మీ, లక్ష్మణ్, దశన్న, లస్మన్న, మురళి, అశోక్, తదితరులున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే


ఇంటికి కోల్పోయిన కుటుంబీకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బోథ్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మరలపెల్లి గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

భాగ్యనగర్ కాలనీలో శిఖర ప్రతిష్ఠాపన


యజ్ఞంలో పాల్గొన్న కాలనీ వాసులు

నిర్మల్ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : భాగ్యనగర్ కాలనీలో శిఖర ప్రతిష్ఠాపన పురస్కరించుకొని శుక్రవారం యజ్ఞం, హోమం నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన రైతుల కోసం మిల్లెట్స్ ప్రత్యక్ష విక్రయ కేంద్రాల ఏర్పాటు


నర్సాపూర్(బి)లో రైతులకు విత్తనాలు అందిస్తున్న దృశ్యం

ఉట్నూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండంలోని నర్సాపూర్ (బి)లో జన జాతీయ గౌరవ సంవత్సరం కార్యక్రమాలలో భాగంగా ఐసీఏఆర్ - భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్), హైదరాబాద్ ఆధ్వర్యంలో మిల్లెట్స్ ప్రత్యక్ష విక్రయ కేంద్రాల ఏర్పాటు అంశం పై గిరిజన రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన రైతులకు మిల్లెట్స్ ఉత్పత్తి, ప్రాసెసింగ్ ప్రత్యక్ష మార్కెటింగ్ అవకాశాలను పరిచయం చేయడం లక్ష్యంగా చేపట్టడం జరిగిందని సీనియర్ శాస్త్రవేత్త డా.ఎ.శ్రీనివాస్ అన్నారు. మిల్లెట్స్ ప్రాసెసింగ్ టెక్నాలజీలు మరియు మార్కెట్ లింకేజెస్ పై రైతులకు అవగాహన కల్పిస్తూ ఆదాయ వృద్ధి కోసం అనుసరించాల్సిన పద్ధతులను గిరిజన రైతులకు వివరించారు. సీనియర్ శాస్త్రవేత్త డా.సేవానాయక్ మిల్లెట్స్ ఉత్కత్తి సాంకేతికతల పై అభివృద్ధి చేసిన పద్ధతులు మరియుశాస్త్రీయ సాగు విధానాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీసీడీ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్లు శివరాజ్, ప్రశాంత్ పాల్గొని రైతులను సమన్వయం చేస్తే సంస్థ కార్యకలాపాల నిర్వహణలో సహకరించారు. ఈ సందర్భంగా మండలంలోని సాలెగూడ, నర్సాపూర్, సాకెర, గొట్టి, ముక్తాపూర్ గ్రామాలకు చెంన 150 మందికి పైగా గిరిజన రైతులకు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం కలిగించారు. రైతులు చర్చల్లో చురుగ్గా పాల్గొని మిల్లెట్స్ సాగు, ప్రాసెసింగ్ ప్రత్యక్ష విక్రయ కేంద్రాల ఏర్పాటు పట్ల ప్రత్యేక ఆసక్తి చూపించారని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జొన్న సీఎస్‌వీ 29ఆర్ రాగి కేఎంఆర్ 301 వంటి మెరుగు పరచిన మిల్లెట్ విత్తనాలు రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఇవి మెరుగైన దిగుబడులకు స్థిరమైన ఉత్పత్తికి తోడ్పడతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన రైతుల్లో మిల్లెట్స్ పట్ల మరింత అవగాహన కలిగి భవిష్యత్తులో ప్రత్యక్ష మా ర్కెటింగ్ ద్వారా ఆదాయ వృద్ధికి మార్గం సుగమం అవుతుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

పడిపోతారు.. జర జాగ్రత్త


కోతకు గురైన దారి

ఇచ్చోడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల వచ్చిన మొంథా తుఫాను ప్రభావానికి వచ్చిన వర్షాలు వరదలకు రహదారులు పెద్దఎత్తున కోతకు గురయ్యాయి. ఇచ్చోడ మండలంలోని గ్రామీణ రహదారులు కంకరతేలి, గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. ఇచ్చోడ నుంచి సిరిచెల్మ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గేర్జం సమీపంలో ఉన్న చిన్నపాటి వంతెన వద్ద రోడ్డు కోతకు గురైంది. జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దారి వెంట రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువ య్యాడు. ఏ మాత్రం అదుపుతప్పిన తీవ్ర ప్రమాదం వాటిల్లే ఆ స్కారం ఉంది. రెండు చోట్ల రోడ్డు సగానికి సగం కోతకు గురైంది. ఆ మార్గంలో ప్రయాణించే ఆటోలు, జీపులు, ట్రాక్టర్లు రహదారి అంచుకు వెళ్తే ఎక్కడ గోతుల్లో పడతామోనని భయపడుతు న్నారు. అంతేకాక భవిష్యత్తులో మిగితా భాగము కుప్ప కూలే స్థితిలో ఉంది. ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేప ట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రొటోకాల్ వివాదంపై అడిషనల్ కలెక్టర్ విచారణ


మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్

బోథ్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రంలో జరిగిన ప్రోటోకాల్ వివాదం పై శుక్రవారం సాయంత్రం ఆదిలాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ రాజేశ్వర్ విచారణ జరిపాడు. తహశీల్దార్ సుభాష్‌చంద్ర సమక్షంలో ఈ విషయమై విచారణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా విచారణ చేపడుతున్నామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ తసుపత్రిలో నెలకొన్న సమస్యల పై జిల్లా వైద్యాధికారితో మాట్లాడుతామని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. అంతేకాక మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నెలకొన్న సమస్యల పైన సంబంధిత అధికారులతో మాట్లాడతామని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల హాస్టల్‌ల పైన వస్తున్న ఆరోపణల పై సంబంధిత ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అందరు గ్రామ పంచాయతీ పరిధిలోని రఘునాథపూర్ గ్రామంలో పాఠశాల మూతబడ్డ విషయమై కథనాలు రావడంతో సమస్యను సంబంధిత ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తామన్నారు.


జైనథ్ లక్ష్మినారాయణ స్వామి సేవలో మహిళ వలంటీర్లు

భక్తులతో కిటకిటలాడిన జైనథ్ లక్ష్మినారాయణ స్వామి ఆలయం

» స్వామివారి సేవలో వలంటీర్లు

» కొనసాగుతున్న జైనథ్ జాతర

జైనథ్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జైనథ్ మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా జైనథ్‌లో జాతర కొనసాగుతుంది. శుక్రవారం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి వందలాది మంది భక్తులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై శ్రీలక్ష్మినారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. కిక్కిరిసిన భక్తుల రాకతో లక్ష్మీనారాయణ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మునుపు ఎన్నడు లేని విధంగా ఈ సారి తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాదిరిగా ఈ సారి జైనథ్ గ్రామానికి చెందిన సుమారు 30 మంది మహిళలు శ్రీలక్ష్మి నారాయణ స్వామిసేవలో పాల్గొని నిత్యభక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జైనథ్ జాతరలో వెలసిన దుకాణాలలో భక్తులు చిన్నరులు, మహిళలు వివిధ వస్తువులను కొనుగోలు చేసిజాతరలో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ దస్నా పూర్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, బీపీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద అశోక్, సెక్రెటరీ దుర్గే భగవాన్ దాస్, సామాజిక కార్యకర్త బం డారి దేవన్న, రంగు ప్రేమ్ రాజ్ గౌడ, కరీం అలీ నురాని పాల్గొన్నారు.

వర్షాల గండం.. రైతుకు భారం

» చైన్ మిషన్లకు అధిక ధరలు,

» బురదలో రవాణా కష్టాలతో అన్నదాతల ఆవేదన


కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబెడుతున్న వరి ధాన్యం దృశ్యం

నర్సాపూర్(జి), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలం లో కురిసిన భారీ వర్షాల కా రణంగా చేతికొచ్చిన వరి పం టను ఇంటికి చేర్చుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకేసారి కోత లు రావడంతో యంత్రాలకు డిమాండ్ పెరిగి, వాటి ధర లు ఆకాశాన్నంటాయి.

కోతలు, రవాణా రెట్టింపు ఖర్చు..

చైన్ మిషన్‌కు గంటకు రూ. 3,500ల చొప్పున, ట్రాక్టర్‌కు రూ.700 చొప్పున చెల్లించాల్సి వస్తోంది. మార్కెట్‌లో కొన్ని చైనా టెక్నాలజీ మిషన్లు తరచుగా నిలిచిపోతుండటంతో కూలీలతో కోతలు చేయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పొలాలు బురదగా మారడంతో ధాన్యాన్ని లోడ్ చేసుకోవడానికి ఖాళీ ట్రాక్టర్లు పొలాల వద్దకు రాలేకపోతున్నాయి. కోసిన ధాన్యాన్ని రోడ్డు వరకు చేరవేయడానికి అదనపు సమయం, కూలీల ఖర్చులతో రైతులకు రవాణా భారం రెట్టింపు అవుతోంది.

తేమ సమస్యతో తిరస్కరణ..

కోత కోసిన ధాన్యంలో అధిక తేమ (మాయిశ్చర్) శాతం ఉండటంతో మిల్లర్లు కొనుగోలు కేంద్రాలు ధాన్యం కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని, యంత్రాల అధిక ధరలను నియంత్రించాలని అలాగే తేమ ఉన్న ధాన్యాన్ని కూడా నిబంధనల మేరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

పరిశీలకుడికి సన్మానం

బోథ్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో గత మూడు రోజుల నుంచి బోథ్ ప్రాంత అడవులలో జీవజాలం పై పరిశోధన నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పరిశోధకుడు సిద్ధార్థ ముఖర్జిని శుక్రవారం యువకులు కలిసి సన్మానించారు. ఈ ప్రాంతంలో ఉన్న అర్థమైన జంతువులు వృక్షాలు పక్షులను గుర్తించిన ఈయన సేవలను అభినందిస్తూ గ్రామానికి చెందిన అబ్దుల్‌తో పాటు వెండి పృథ్వీలు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా పరిశోధకుడు మాట్లాడుతూ భిక్ష సంపద పక్షలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పి.చంటి ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.9; కనిష్ఠం 13.4
నిర్మల్ జిల్లా వార్తలు
8
శనివారం 15 నవంబరు 2025





కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

దళారులను నమ్మి మోసపోవద్దు

» ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి

నిర్మల్ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రైతులను దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మూతాపూర్, వెంగ్వాపేట్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకానికి క్వింటాకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎస్‌వో నర్సయ్య, ఆత్మ చైర్మన్ రాంరెడ్డి, మూతాపూర్ పాక్స్ చైర్మన్ బోండ్ల గంగాధర్, మంజులాపూర్ పాక్స్ చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సాధసుదర్శన్, తదితరులు ఉన్నారు.

ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలి

» జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి

నిర్మల్‌రూరల్, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 9, 10 తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రభుత్వగుర్తింపు పొందిన ఎయిడెడ్ పాఠశాలల బీసీ, ఈ బీసీ విద్యార్థులు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం డిసెంబరు 15లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డి.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ తరపున 2025-26 విద్యాసంవత్సరానికి రూ.4వేల ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ మంజూరు అవుతుందని పేర్కొన్నారు. వివరాలకు 9849 290049 నెంబర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు.

విద్యార్థులను రోజూ పాఠశాలకు పంపాలి

కుంటాల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రతీరోజూ పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రిన్సిపాల్ రాజు విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కుంటాల స్థానిక ఆదర్శ మోడల్ పాఠశాలలో శుక్రవారం పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్ రాజు మాట్లాడారు. విద్యార్థుల ప్రగతి, హాజరు శాతంపై తల్లిదండ్రులు ఎల్లవేళలా పర్యవేక్షించాలని అన్నారు. అంతేగాకుండా విద్యార్థుల్లో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు ఉన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ

ముథోల్, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చించాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామీ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులపై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ టీఏ శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామంలో చేసిన, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పలు సలహా, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మోడపు రమేష్, కార్యదర్శి అమిత, గ్రామస్థులు, కూలీలు, పాల్గొన్నారు.

» డీసీఎంఎస్ వర్సెస్ పీఏసీఎస్
» రైతులకే కొనుగోలు బాధ్యతలు ఇవ్వాలని డిమాండ్
» పలు గ్రామాల్లో మొదలైన ఆందోళనలు
» ఐకేసీ సెంటర్ల మార్పులపైనా అభ్యంతరాలు
» కమీషన్‌ల కోసమేనంటూ ఆరోపణలు



కొనుగోలు రగడ

నిర్మల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపులపై చాలాచోట్ల రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రైతులు, మహిళా రైతులతో ప్రత్యక్షంగా సంబంధాలు లేని డీసీఎంఎస్‌కు నిబంధనలకు విరుద్ధంగానే కాకుండా బలవంతంగా కేంద్రాల కేటాయింపుపై సర్వత్రా వ్యతిరేకత మొదలైంది. డీసీఎంఎస్‌కు కాకుండా పీఏసీఎస్‌లకు అలాగే ఐకేపీ సంఘాలకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను కేటాయించాలన్న డిమాండ్ గత ఏడాది కాలం నుంచి కొనసాగుతోంది.

మార్పులతో గందరగోళం

మొదట్లో అధికారులు డీసీఎంఎస్‌కు తక్కువ సంఖ్యలోనే కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నా ఆ తర్వాత డీసీఎంఎస్ అధికారులు, కొంతమంది దళారులు కేంద్రాలను మార్పు చేస్తూ గందరగోళానికి తెరలేపుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు రూ.38లను కమిషన్‌రూపంలో చెల్లిస్తున్నారు. అయితే కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు లక్షల రూపాయల్లో కమిషన్లు వస్తున్నందున దీనిపై డీసీఎంఎస్ ఖండించినట్లు ఆరోపణలున్నాయి. డీసీఎంఎస్‌కు సంబంధించిన కొంతమంది అధికారులు పథకం ప్రకారం ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను బలవంతంగా మార్పులు చేయించి ఆ కేంద్రాలను తమ ఆధీనంలోకి తీసుకుంటుండడం అభ్యంతరాలకు కారణమవుతోందంటున్నారు. క్వింటాల్ ధాన్యం కమిషన్‌కు సంబంధించిన డబ్బులను పొందేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారంటున్నారు. డీసీఎంఎస్‌కు కేటాయించిన కేంద్రాలను ఆ సంస్థ తిరిగి ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్తుతున్నట్లు ఆరోపణలున్నాయి. డీసీఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రాలను దక్కించుకున్న ప్రైవేటు వ్యక్తులు తమ కమిషన్‌కు సంబందించిన రూ.38 నుంచి 19 డీసీఎంఎస్‌కు చెల్లిస్తున్నారని, మిగతా రూ.19లను సదరు ప్రైవేటు వ్యక్తి తీసుకుంటున్నారని పేర్కొంటున్నారు. రూ.లక్షల్లో కొనుగోలు లావాదేవీలు కొనసాగుతుండడంతోనే కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పథకం ప్రకారం డీసీఎంఎస్‌పై ఒత్తిడి తీసుకువస్తుండడమే కాకుండా కమిషన్ డబ్బులను ఆశచూపి పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాల మార్పు వ్యవహారాన్ని సాగిస్తున్నారు.

డీసీఎంఎస్‌కే వత్తాసు

రైతులు, ఐకేపీ సభ్యుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా సంబంధిత అధికారులు సైతం డీసీఎంఎస్‌కే వత్తాసు పలుకుతున్నట్లు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. అధికారుల సహకారాలతోనే డీసీఎంఎస్ తమకు కేటాయించిన కొనుగోలు కేంద్రాలను స్వాధీనం చేసుకుంటోందని విమర్శిస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో రైతులు, ఐకేపీ సభ్యులు డీసీఎంఎస్ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులుచేసి తమకు కేటాయించిన కొనుగోలు కేంద్రాలను ఆ సంస్థకు అప్పగించవద్దంటూ డిమాండ్‌చేస్తున్నారు.

జిల్లాలో 317 కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో మొత్తం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 317 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సారి లక్ష ఎకరాలకు పైగా ధాన్యాన్ని సాగుచేశారు. దిగుబడులు సైతం ఆశాజనకంగానే ఉండడంతో దానికి అనుగుణంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. మొత్తం 317 కొనుగోలు కేంద్రాలకు గానూ ఐకేపీకి 159, పీఏసీఎస్‌లకు 129, డీసీయంయస్‌కు 21, ఐటీడీఏకు 8 కొనుగోలు కేంద్రాలను కేటాయించారు. ఇప్పటికే ఈ 317 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. దాదాపు 1046 మంది రైతులు 5365 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సైతం ఈ కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే అమ్ముకున్నారు. అయితే కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వహణ తీరు, అసౌకర్యాలను ఎత్తిచూపుతూ ఆ కేంద్రాలను డీసీయంయస్‌కు కేటాయిస్తుండడం ప్రస్తుత వివాదానికి కారణమవుతోందంటున్నారు.

ఐకేపీ అభ్యంతరం

జిల్లా వ్యాప్తంగా 159 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ మహిళా సంఘాలకు కేటాయించారు. అయితే ఈ కేంద్రాలను క్రమంగా డీసీయంయస్‌కు బదలాయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి సంబంధించి సారంగాపూర్‌లోని తాండ్ర గ్రామానికి చెందిన ఐకేపీ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు సైతం స్వయంగా ఫిర్యాదు చేశారు. తమ కేంద్రాలను కొంతమంది పథకం ప్రకారం కమిషన్‌ల కోసమే డీసీఎంఎస్‌కు బదలాయిస్తున్నారని విమర్శిస్తున్నారు.

భారీగా కమిషన్‌ల అక్రమాలు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్ ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం రూ.30వేలను కమిషన్‌గా చెల్లిస్తోంది. పెద్దమొత్తంలోనే కమిషన్ వస్తున్నందున ఈ డబ్బులపై అందరి కన్ను పడుతోంది. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కమిషన్ డబ్బులకు కక్కుర్తి పడి సంబంధిత అధికారులపై ఒత్తిడిలు తీసుకువస్తున్నారంటున్నారు. ఐకేపీ, పీఏసీఎస్‌లకు కేటాయించిన కొనుగోలు కేంద్రాలను పథకం ప్రకారం డీసీయంయస్ ఆధీనంలోకి తీసుకొని బినామీలుగా వాటిని ఈ ప్రైవేటు వ్యక్తులు కైవసం చేసుకుంటున్నారని అంటున్నారు. అయితే ప్రైవేటు వ్యక్తులు తాము సగం డబ్బులను తీసుకుంటుండడంగా మరో సగం డబ్బులను డీసీ ఎంఎస్‌కు చెల్లిస్తున్నారని చెబుతున్నారు. జిల్లాలో డీసీఎంఎస్ కార్యకలాపాలు జరగకపోతున్నప్పటికీ ఆ సంస్థ ఐకేపీ, పీఏసీఎస్‌ల నుంచి కొనుగోలు కేంద్రాలను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండడం రైతులు, మహిళా సంఘాల అభ్యంతరాలకు కారణమవుతోంది.



జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా నెహ్రూ జయంతి

నిర్మల్‌రూరల్, నవంబరు14(ఆంధ్రజ్యోతి): భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ (చాచానెహ్రూ) జయంతిని శుక్రవారం డీసీసీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్ను, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశనిర్మాణం, ప్రజాస్వామ్యం బలపరిచే దిశగా, శాంతి-సౌభ్రాతృత్వాలపై నెహ్రూ చూపిన దారిని మనం ఎల్లప్పుడు స్మరించుకోవాలని, ఆయన సిద్ధాంతాలు నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు.

రత్నాపూర్ కాండ్లిలో..

భారతదేశాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లిన మహనీయుడు జవహర్ లాల్ నెహ్రూ అని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం రత్నాపూర్ కాండ్లి గ్రామంలో ఉన్న నెహ్రూ విగ్రహానికి నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సామభీమ్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ముఖ్యమైన నీటి ప్రాజెక్టుల్లో ఒకటైన ఎస్సారెస్పీ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఆయన హయాంలోనే నిర్మించారని, నేడు అదే ప్రాజెక్టు రాష్ట్రంలో సగం జిల్లాలను సస్యశ్యామలం చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఆత్మాచైర్మన్ రామ్‌రెడ్డి, సరస్వతి డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ మొయినుద్దీన్, మాజీ సర్పంచ్ గణేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ పథ సంచలన్

కుంటాల, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకల్లో భాగంగా శుక్రవారం కుంటాలలో కుంటాలశాఖ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవ పథ సంచలన్ నిర్వహించారు. ఈ పథ సంచలన్‌లో గ్రామ ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు మంగళ హారతులతో ర్యాలీపై పూల వర్షం కురిపించారు. ర్యాలీ అనంతరం కుంటాల మున్నూరుకాపు సంఘభవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్‌తోపాటు వక్త రాజులవార్ దిగంబర్, ముఖ్య అతిథిగా కొత్తకాపు గంగన్న, విశిష్ఠ అతిథి మైన శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. వ్యక్తి నిర్మాణం సమాజ సంఘటితం తద్వారానే దేశరక్షణ ధ్యేయంగా స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ఏర్పడి 100వ సంవత్సరం పూర్తవుతుందన్నారు. శతాబ్ది ఉత్సవ కార్యక్రమం సందర్భంగా మండలంలో భారీఎత్తున్న ఏర్పాట్లు చేశారు. వందేళ్ల వేడుకల్లో 60ఏళ్ల అనుభవం సీనియర్ స్వయం సేవకులతోపాటు నేటి తరం కార్యకర్తలందరూ పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

కుంటాల, నవంబరు14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల పక్షాన పోరాడుతుందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కుంటాలలో ఆయన మాట్లాడుతూ గతంలో పదేళ్లలో సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదన్నారు. సీసీఐ ద్వారా గతంలో ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసిందని, ఇప్పుడు ఎకరాకు 7క్వింటాళ్ల నిబంధన పెట్టడంతో రైతులకు అన్యాయం జరుగుతోందని అన్నారు. ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, స్థానిక నాయకులు వెంకటేష్, జుట్టు మహేందర్ పాల్గొన్నారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుపై టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.



పిల్లలకు దుస్తులు, పండ్లు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీవాణి, కలెక్టర్ అభిలాష అభినవ్



వాసవి పాఠశాలలో చిన్నారుల నృత్య ప్రదర్శన



వివిధ వేషధారణలో విద్యార్థులు



రబీంద్ర పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌లో వంటలను పరిశీలిస్తున్న ముథోల్ ఎస్సై

ఘనంగా బాలల దినోత్సవం

బాలల దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. కొండాపూర్‌లోని బాల సదనంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎస్.శ్రీవాణి ముఖ్యఅతిథులుగా హాజరై పిల్లలతో మాట్లాడారు. ఖానాపూర్‌లోని కేటీఎస్‌లో విద్యార్థుల సాహసకృత్యాలు ఆకట్టుకున్నాయి. పలు పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. కొన్నిచోట్ల ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.

• నెట్‌వర్క్



సాహస ప్రదర్శనలు ఇస్తున్న కేటీఎస్ విద్యార్థులు



తానూర్‌లోని డిస్కవరి డ్రీమ్స్ పాఠశాలలో చిల్డ్రన్స్ డే ఆకారంలో విద్యార్థులు



కల్లూరు కస్తుర్బా పాఠశాలలలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు



మొక్క నాటుతున్న దృశ్యం



నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, పాల్గొన్న విద్యార్థులు



పాక్‌పట్ల పాఠశాలలో పాఠం బోధిస్తున్న విద్యార్థిని



ఎడ్‌బిడ్ ఫ్యూచర్ కాన్సెప్ట్ స్కూల్‌లో..

రైతులు దళారుల వలలో పడొద్దు

కుంటాల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రైతులు దళారుల వలలో పడొద్దని ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. తమ దిగుబడులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధిపొందాలని అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కుంటాలతోపాటు కల్లూరు, అందకూర్, అంబకంటి, లింబా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అప్కగజ్జా రాం యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, రమణరావు, మాజీ సర్పంచ్ ఎగ్గాం గజ్జారాంతోపాటు పీఏసీఎస్ సిబ్బంది, డైరెక్టర్లు ఉన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామరావు పటేల్



వంటకాలను పరిశీలిస్తున్న దృశ్యం

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

కుంటాల, ఆంధ్రజ్యోతి14 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రం కుంటాల స్థానిక ఆదర్శ మోడల్ పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి వారి ఇంటి వద్ద తయారుచేసిన పలు రకాల వంటకాలను కార్యక్రమంలో ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ రాజుతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు ఫుడ్ పెస్టివల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన వంటకాలను పరిశీలించారు. అంతేగాకుండా పలువురు విద్యార్థులు ఇంటివద్ద తయారు చేసి తీసుకవచ్చిన వంటకాలను ఇతర విద్యార్థులకు విక్రయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన



విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఖానాపూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నిర్మల్‌లో న్యాయవాది అనిల్‌కుమార్ వాహనాన్ని పోలీసులు ధ్వంసం చేయడం సరికాదంటూ శుక్రవారం ఖానాపూర్‌లో న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం తెలిపారు. ఈ సందర్భంగా ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రరాజం సురేష్ మాట్లాడుతూ నిర్మల్‌లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జరిగిన ఘటనను ఖానాపూర్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ చర్యకు నిరసనగా ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజలింగం, న్యాయవాదులు మట్టేరి రాజశేఖర్, వెంకట్ మహేంద్ర, బాశెట్టి శివ, షబ్బీర్ పాషా, సలీం ఖాన్, షేక్ ఖదీర్, రాచమల్ల అశోక్, ఎర్ర రవి, తదితరులున్నారు.